అన్నదానానికి రూ.లక్ష వితరణ

రూ.లక్ష అందజేసి రసీదును స్వీకరిస్తున్న దాతలు

భద్రాచలం, జూన్ 4: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహించే ఉచిత అన్నదాన పథకానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి వాస్తవ్యులు గడ్డం భారతి మంగళవారం ఆలయ అధికారి లింగాల సాయిబాబాకు రూ.లక్ష అందజేశారు. తొలుత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉపాలయాలను సందర్శించి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. దాతను ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

రామయ్యకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జూన్ 4: భద్రాచలం దివ్యక్షేత్రంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజలను భక్తి, శ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి సంప్రదాయబద్ధంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. ఉదయం గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలోని స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, తమలపాకులతో పూజ చేశారు. సాయంత్రం స్వామివారి మెడలో అప్పాలు, వడ మాలలు సమర్పించారు.

బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేత

బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జూన్ 4: మండలంలోని రెడ్యాలపాడు గ్రామానికి చెందిన పాకలపాటి భాస్కరరావు అక్టోబర్ 2023న మృతి చెందారు. మృతుడు బీఆర్ఎస్‌లో సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ అందజేసిన రూ.2లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో గోపాలరావు, శ్రీను, చంటి, సత్యం పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

ఆళ్లపల్లి, జూన్ 4: మండలంలోని మర్కోడు పంచాయతీ శివారులో మంగళవారం ఓ ట్రాక్టర్ బోల్తా కొట్టింది. మిషన్ భగీరథ మరమతుల నేపథ్యంలో గుండాల మండలం నుంచి పైపులు, ఇతర సామగ్రి తీసుకుని నడిమిగూడెం గ్రామానికి వస్తున్న ట్రాక్టర్ మర్కోడు గ్రామ శివారు తుమ్మచెట్టు సమీప పరిధిలోని ఓ మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పింది.

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో అద్భుత విజయం... అద్భుత సంచలనం...లిటిల్‌ఫ్లవర్స్ కే సాధ్యం!...
Intermediate 2nd Year -2024
STATE TOP MARKS 989 Suhana Afza H.T.No.2444203388 MPC
STATE TOP MARKS 988 V.Pravalika H.T.No.2444203303 MPC
STATE TOP MARKS 986 Md.Shama Ara H.T.No.2444202802 BiPC
MPC, BIPC, CEC, HEC, MEC E/M & T/M
అత్యుత్తమ జరుగుచున్నవి
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell : 9866810122, 9121183410

లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించండి

మణుగూరు టౌన్, జూన్ 4: మణుగూరు ఏరియాలోని సింగరేణి కార్మికులు నివాసముంటున్న కాలనీ ప్రాంతాల్లో లో ఓల్టేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఏరియా ఏజీఎం నర్సిరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ బ్రాంచి ఇన్‌చార్జి నాగెల్లి వెంకట్ మాట్లాడుతూ.. పీవీకాలనీ, బాంబేకాలనీలోని లో వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. అదేవిధంగా లో ఓల్టేజీ వల్ల ఇంట్లోని విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజ్ సమస్య ఏర్పడకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.

నిషేధిత గుట్కాపై విస్తృత తనిఖీలు

మణుగూరు టౌన్, జూన్ 4: పట్టణంలో నిషేధిత గుట్కా విక్రయాలపై మణుగూరు పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎస్సై మేడ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిషేదించిన గుట్కాను విక్రయిస్తే కఠినంగా వ్యవహరిస్తమని హెచ్చరించారు. కిరాణా దుకాణాల్లో, పాన్ షాపుల్లో నిషేదిత గుట్కా ప్యాకెట్లను తనిఖీ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సాగుకు అన్నదాత సన్నద్ధం

దుమ్ముగూడెం మండలంలో దుక్కులు చేస్తున్న రైతు

దుమ్ముగూడెం, జూన్ 4: తొలకరి వానలతో రైతన్నలు వ్యవసాయ సాగుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని వర్షాలు అడపాదడపా కురుస్తున్నాయి. దీంతో ఏజెన్సీ మండలంలోని రైతులు వ్యవసాయ సాగుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది మండలంలో పత్తి సాగు 21 ఎకరాల్లో జరగనుంది. ఇప్పటికే రైతులు పత్తి విత్తనాలు తెచ్చుకొని నాటుకునే పనిలో ఉన్నారు. ఈ ఏడాది ముందుగానే వర్షం కురవడంతో సాగుకు ఇబ్బందులు లేదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పంట మార్పిడితోనే అధిక దిగుబడి

రైతులు ప్రతీ ఏడాది వేసే పంట కాకుండా పంట మార్పిడి చేసి వేరే పంటలు వేసుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖాధికారుల సలహాలు పాటిస్తూ పంట మార్పిడితో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.

మద్దుకూరులో బీజేపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ

మద్దుకూరులో ఘర్షణ పడుతున్న టీడీపీ, బీజేపీ కార్యకర్తలు

చండ్రుగొండ, జూన్ 4: పార్లమెంటు ఎన్నికలు, ఏపీలో శాసనసభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయాన్ని కాంక్షిస్తూ మద్దుకూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం బీజేపీ, టీడీపీ నాయకులు మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించగా టీడీపీలోని మరో వర్గం నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, ఘర్షణ చోటు చేసుకుగా ఒకిరినొకరు నెట్టుకొన్నారు. బీజేపీ కార్యకర్తలు టీడీపీ జెండాలతో ర్యాలీ ఎలా తీస్తారని నిలదీశారు. దీంతో అక్కడ బీజేపీ నాయకులు, ఇక్కడ ర్యాలీలో టీడీపీ నాయకులే టీడీపీ జెండాలు పట్టుకున్నారని, గంట క్రింతం మీరు (టీడీపీలోని మరో వర్గం) లోకల్‌గా కాంగ్రెస్ నాయకులతో ర్యాలీ తీశారుగా , దీని కేమి సమాధానం చెబుతారని వాగ్వాదానికి దిగారు. ఇరుపక్షాల మధ్య వివాదం పెద్దదవుతుండటంతో అక్కడ ఉన్న గ్రామస్తులు వారిని వారించి ఘర్షణ పెద్దగా కాకుండా చూశారు. ఇంత గొడవ జరిగినా పోలీసులు మాత్రం గ్రామానికి రాకపోవడం విశేషం.

రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

ధాన్యం నాణ్యతను తనిఖీ చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్

అశ్వారావుపేట, జూన్ 4: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కోసం రైతులు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సివిల్ సప్లయ్ టెక్నికల్ అసిస్టెంట్ వేణు అన్నారు. మంగళవారం పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ధాన్యంలో తాలు ఎక్కువగా ఉన్నట్లయితే తూర్పార పట్టిన తర్వాత కొనుగోలు చేస్తామని చెప్పారు. తాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పుడు తూర్పారబట్టడం ఎందుకని రైతు రామకృష్ణ ప్రశ్నించారు. ప్రభుత్వం పంపిణీ చేసే విత్తన బస్తాల్లోనూ తాలు వస్తుందని, అప్పుడు ధర తగ్గిస్తారా అని నిలదీశారు. సరైన సమాదానం రాకపోవటంతో ఆగ్రహించిన రైతు రామకృష్ణ తనిఖీ రిపోర్ట్ తనకు కూడా ఇవ్వాలని, అప్పుడు తాను నిర్ణయం తీసుకుంటానన్నారు. ఆయన వెంట అశ్వారావుపేట సొసైటీ సీఈవో మానేపల్లి విజయ్ బాబు, ఏఈవోలు సతీశ్, షకీరా భాను, తదితరులు ఉన్నారు.

జనసేన, టీడీపీ శ్రేణుల సంబురాలు

అశ్వారావుపేట టౌన్: సంబురాలు చేసుకుంటున్న నాయకులు

భద్రాచలం, జూన్ 4: ఏపీలోని పిఠాపురం నుంచి జనసేన పార్టీనుంచి పవన్‌కల్యాణ్ గెలుపొందడం పట్ల పట్టణంలో కాపు యువసేన నాయకులు సంబురాలు నిర్వహించారు.

అశ్వారావుపేట టౌన్, జూన్ 4: ఏపీలో మంగళవారం వెలువడిన ఫపలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ఏకపక్షంగా విజయం సాధించటంతో అశ్వారావుపేటలో ఆయా పార్టీల నాయకులు సంబురాలు జరుపుకున్నారు.

చండ్రుగొండ, జూన్ 4: ఏపీలో టీడీపీ కూటమి విజయం పట్ల టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు.

బూర్గంపహాడ్, జూన్ 4: ఏపీలో టీడీపీ భారీ విజయాన్ని సాధించడంతో టీడీపీ జిల్లా నాయకుడు గుంటుపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు.

టేకులపల్లి, జూన్ 4: ఏపీలో ఎన్‌డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో టీడీపీ, జనసేన శ్రేణులు మంగళవారం టేకులపల్లిలో సంబురాలు చేసుకున్నారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, స్థానిక కోదండ రామాలయంలో 51 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. బోడ్డు రోడ్డు సెంటర్‌లో టపాసులు కాల్చారు.

పాల్వంచ, జూన్ 4: పాల్వంచలోని పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ సంబురాలు చేసుకున్నారు.

బూర్గంపాడు, జూన్ 4: టీడీపీ నాయకులు బూర్గంపాడులో సంబురాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

నారాయణపేట జడ్పీ హైస్కూల్‌కు అవార్డు

నారాయణపేట జడ్పీ పాఠశాల

కొత్తగూడెం అర్బన్, జూన్ 4 : రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ చాంపియన్ పోటీల్లో అశ్వారావుపేట మండలం నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రీన్ చాంపియన్‌షిప్ అవార్డు లభించిందని డీఈవో వెంకటేశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేతుల మీదుగా బుధవారం అవార్డు అందుకోనున్నట్లు పేర్కొన్నారు. కాగా.. అవార్డు అందుకోనున్న హెచ్ఎం పద్మావతిని డీఈవోతోపాటు జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, ఎంఈవో శేషయ్య అభినందించారు.

టూరిజం సిబ్బందికి ఎండీ అభినందన

సిబ్బందిని అభినందిస్తున్న రమేష్‌నాయుడు

పాల్వంచ రూరల్, జూన్ 4: రిజర్వాయర్‌లో దూకిన మహిళను కాపాడిన టూరిజం సిబ్బందిని ఆ సంస్థ ఎండీ అభినందించారు. ఈ నెల 2న పాల్వంచకు చెందిన మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు కిన్నెరసాని డ్యామ్‌పై నుంచి నీటిలోకి దూకింది. అదే సమయంలో అక్కడికి దగ్గర్లో విధుల్లో ఉన్న జెపిఎ.రత్నం గమనించి పరుగు పరుగున వెళ్లారు. బోటింగ్ సిబ్బంది అజహర్, వజ్జా బాబూరావు సహకారంతో ఆమెను కాపాడారు. పత్రికల్లో వచ్చిన ఈ వార్తను తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ కె.రమేష్ నాయుడు చూశారు. ఆ ముగ్గురు సిబ్బందిని హైదరాబాద్‌లోని కార్యాలయానికి సోమవారం పిలిపించి అభినందించి, రివార్డు అందించారు.

సింగరేణి సమస్యలపై సీఎండీకి వినతి

కొత్తగూడెం సింగరేణి, జూన్ 4: సింగరేణిలోని సమస్యలపై సీఎండీ బలరాంకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మంగళవారం హెడ్డాఫీస్‌లో సీఎండీకి వినతిపత్రం అందించారు. సింగరేణిలో ఐటీఐ అప్రెంటిస్ పూర్తి చేసిన అభ్యర్థులతో మాత్రమే ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

పర్సనల్ జీఎంగా దీక్షితులు

కొత్తగూడెం సింగరేణి, జూన్ 4: సింగరేణి జీఎం పర్సనల్(ఐఆర్ అండ్ పీఎం)గా బీఆర్ దీక్షితులు మంగళవారం విధుల్లో చేరారు. ఇక్కడి పర్సనల్ జీఎం హనుమంతరావు ఉద్యోగ విరమణతో ఈ స్థానం ఖాళీ అయింది. సెక్యూరిటీ జీఎంగా ఉన్న దీక్షితులుకు పర్సనల్ జీఎంగా ఉన్న తాధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. జీఎం పర్సనల్(వెల్ఫేర్) సామ్యూల్ సుధాకర్ సెలవులో ఉండటంతో ఆయన బాధ్యతలను కూడా దీక్షితులు ఇప్పటికే నిర్వర్తిస్తున్నారు.

సెల్ టవర్ వద్దని ఆందోళన

చుంచుపల్లి, జూన్ 4: మండలంలోని ఎన్‌కే నగర్ పంచాయతీ సరిహద్దుల్లో అనుమతులు లేకుండా ఎయిర్‌టెల్ సెల్ టవర్ ఏర్పాటు యత్నాన్ని స్థానికులు అడ్డుకున్నారు. టవర్ నుంచి వచ్చే రేడియేషన్‌తో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటాని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి, పోలీసులు అక్కడికి చేరుకుని, పంచాయతీ అనుమతులు లేకుండా టవర్ ఎలా నిరిస్తున్నారంటూ బాధ్యులను ప్రశ్నించారు. దీంతో టవర్ ఏర్పాటు పనులు ఆగిపోయాయి.

నేడు పర్యావరణ ర్యాలీ

కొత్తగూడెం టౌన్, జూన్ 4: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9.00 గంటలకు జిల్లా కోర్టు సముదాయం నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు ర్యాలీ ఉంటుంది. జిల్లా కోర్టు అధికారులు ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

6న సర్టిఫికెట్ల పరిశీలన

కొత్తగూడెం టౌన్, జూన్ 4: కార్పొరేట్ కాలేజీల్లో ప్రవేశానికి మొదటి విడతలో ఎంపికై, సీజీజీ/ఈ-పాస్ నుంచి మెసేజ్ అందుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లను ఈ నెల 6న పరిశీలించనున్నట్లు డిస్ట్రిక్ట్ ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య ఒక ప్రకటనలో తెలిపారు. మెసేజ్ అందుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలో ఉదయం 10 గంటలకు వెరిఫికేషన్‌కు హాజరుకావాలని సూచించారు.

8న లోక్‌అదాలత్

కొత్తగూడెం టౌన్, జూన్ 4: జిల్లా కోర్టులో ఈ నెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి క ప్రకటనలో తెలిపారు. కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసుల అప్పీల్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు.

గుట్కా విక్రేతలపై కేసు

పాల్వంచ రూరల్, జూన్ 4: గుట్కా విక్రేతలపై రూరల్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు... మండలంలోని పాత సూరారంలోగల రెడ్డిబోయిన లింగయ్య, జక్కుల నాగలక్ష్మి కిరాణా షాపులను పోలీసులు సోమవారం తనిఖీ చేశారు. రూ.7వేల విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేశారు.

సీపీఐ నాయకుడు మృతి

పాల్వంచ, జూన్ 4: స్థానిక వెంగళరావు కాలనీకి చెందిన సీపీఐ నాయకుడు తాటికొండ నాగప్రసాద్ (34) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో నాగప్రసాద్ మృతదేహాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంగళవారం సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మండలి కౌంటింగ్‌కు సర్వం సిద్ధం!

నల్లగొండ ప్రతినిధి, జూన్ 4 (నమస్తే తెలంగాణ) : వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైంది. నల్లగొండ పట్టణం శివారులోని ఎ.దుప్పలపల్లి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములలో లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం 8గంటల నుంచి లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం నాలుగు కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేశారు. ఒక్కో హాల్‌లో 24 టేబుళ్లపై లెక్కింపు కొనసాగుతుంది. ముందుగా బ్యాలెట్ పత్రాలను కట్టలుగా కట్టే కార్యక్రమాన్ని చేపడుతారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఇదే కొనసాగవచ్చని అంచనా. అనంతరం ఓట్ల లెక్కింపు మొదలు కానుంది. ఒక్కో రౌండ్‌లో 96వేల ఓట్ల చొప్పున ప్రథమ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఇలా మొత్తం నాలుగు రౌండ్లలో పోలైన 3,36,005 ఓట్లను లెక్కించనున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితోపాటు మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాగా.. కౌంటింగ్‌కు అధికారులు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక ఓట్ల లెక్కింపు ప్రాంతంలో 144 సెక్షన్ ఏర్పాటు చేస్తూ మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు. పూర్తిగా సీసీ టీవీల పర్యవేక్షణలో నిఘా కొనసాగనుంది. మరోవైపు నేటి కౌంటింగ్ కోసం మంగళవారం సాయంత్రం నుంచే జిల్లా కేంద్రంలో సందడి మొదలైంది.

ముందుగా బండిల్స్ ప్రక్రియ

నాలుగు కౌంటింగ్ హాళ్లలో ఒక్కో హాల్‌లో 24 టేబుళ్ల చొప్పున మొత్తం 96 టేబుళ్లపై లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. వీటిపై ముందుగా బ్యాలెట్ పత్రాలను కట్టలు కట్టే కార్యక్రమం చేపడుతారు. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. 605 పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన బ్యాలెట్ బాక్సులను వరుస క్రమంలో టేబుల్‌కు ఒకటి ఇచ్చి ఓపెన్ చేస్తారు. బ్యాలెట్ బాక్సుల్లోని బ్యాలెట్ పేపర్లను టేబుల్‌పై కుప్పగా పోసి 25 పేపర్లను ఒక కట్టగా చేసి బండిల్స్ చేస్తారు. పోస్టల్ బ్యాలెట్లను కూడా ఇదే సమయంలో వీటితో కలిపేస్తారు. ఎప్పటికప్పుడు వీటన్నింటినీ తీసుకెళ్లి ఓ పెద్ద డ్రమ్ములో వేస్తారు. బండిల్ కార్యక్రమం పూర్తయ్యాక లెక్కింపు మొదలు కానుంది. అయితే.. బండిల్ కట్టేందుకే కనీసం ఐదు నుంచి ఆరు గంటల సమయం పట్టొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇది కొనసాగుతుండవచ్చని అంచనా. ఆ తర్వాతే అసలు ఓట్ల లెక్కింపు మొదలు కానుంది. తొలి ప్రాధాన్యత ఓట్లను ముందుగా లెక్కిస్తారు. లెక్కింపునకు రెండు రోజుల సమయం పట్టవచ్చని భావిస్తున్న అధికారులు షిఫ్టులుగా సిబ్బందిని నియామకం చేశారు. సమయంతో సంబంధం లేకుండా ఒక్కో ప్రక్రియ ముగిసే వరకు ఒక షిఫ్ట్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని తెలిసింది. ఇక ఇదేవిధంగా కౌంటింగ్ ఏజెంట్లకు కూడా షిఫ్టుల వారీగా పాస్‌లు జారీ చేశారు.

సాయంత్రానికి తొలి ఫలితం..

బ్యాలెట్ పేపర్లన్నింటినీ 25 చొప్పున కట్టలు కట్టడం పూర్తి చేశాక తొలి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఒక్కో టేబుల్‌కు 40 కట్టల చొప్పున మొత్తం వెయ్యి ఓట్లను ఒక రౌండ్‌లో ఇస్తారు. ఇలా ఒకేసారి 96 టేబుళ్లపై 96వేల ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. ఇలా చేపట్టే తొలి రౌండ్ ఫలితం నేటి సాయంత్రం 5గంటల వరకు వెలువడవచ్చని అంచనా. బండిల్స్ కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు ముగిస్తే గంట విరామం అనంతరం మూడు గంటలకు తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలైతే గంటన్నర నుంచి రెండు గంటల్లో తొలి రౌండ్ ఫలితం వెలువడవచ్చని అంచనా. ఇలా అనుకున్నది అనుకున్నట్లు జరిగితే అర్ధరాత్రి 12గంటల వరకు తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కావచ్చని భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,36,005 ఓట్లు పోలైన విషయం తెలిసిందే. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సమయంలోనే చెల్లని ఓట్లను వేరు చేస్తారు. ఆ తర్వాత చెల్లిన ఓట్ల నుంచే గెలుపు కోటాను నిర్ధారిస్తారు. చెల్లిన ఓట్లలో 50శాతం+1ను గెలుపు కోటా కానుంది. తొలి ప్రాధాన్యత ఓట్లలో ఏ అభ్యర్థికీ గెలుపు కోటా రాకపోతే అప్పుడు ఎలిమినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. ఇదే జరిగితే తర్వాత కూడా కౌంటింగ్ కొనసాగనుంది.

ఎలిమినేషన్‌కు మరింత సమయం

తొలి ప్రాధాన్యత ఓట్లు పూర్తయ్యే సరికి అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లపై, అదేవిధంగా గెలుపు కోటాపై స్పష్టత వస్తుంది. అప్పటికీ ఎవరూ గెలుపు కోటా ఓట్లు సాధించలేకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను మొదలు పెడుతారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ రౌండ్‌ను ప్రారంభిస్తారు. ఆయనకు బ్యాలెట్‌లో పడిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను ఆయా అభ్యర్థుల వారీగా పంచుతూ వస్తారు. ఇలా ఒక్కో అభ్యర్థిని కింది నుంచి పైకి ఎలిమినేట్ చేస్తూ కౌంటింగ్ కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఏ అభ్యర్థికైనా గెలుపు కోటా ఓట్లు వస్తే అక్కడితో కౌంటింగ్‌ను నిలిపివేసి విజేతను ప్రకటిస్తారు. అయితే.. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో ఎలిమినేషన్ ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగే అవకాశం ఉంది. కిందటిసారి ఎలిమినేషన్ రౌండ్‌కే 44 గంటల సమయం పట్టింది. ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలోనూ విజేత తేలకపోతే తృతీయ ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించనున్నారు. కానీ.. ఇంతవరకు తృతీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు.

పకడ్బందీ ఏర్పాట్లు

రెండు రోజుల పాటు జరుగనున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ హాల్ వెలుపుల, లోపల కలిపి మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. కిలోమీటర్ పరిధిలో 144సెక్షన్ విధించారు. కేశరాజుపల్లి శివారులోనే పాస్‌లు ఉంటేనే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే కౌంటింగ్ టేబుళ్లు, వాటికి ఆనుకుని బ్యాలెట్ పత్రాలను వేసేందుకు అభ్యర్థుల వారీగా ప్రత్యేక ర్యాక్‌లు, ఈ టేబుళ్లకు ఎదురుగా ఇనుప జాలీ ఏర్పాటు చేసి మరోవైపు కౌంటింగ్ ఏజెంట్లు కూర్చునేలా కుర్చీలు వేశారు. అభ్యర్థుల వారీగా బ్యాలెట్ పేపర్లను వేసేందుకు ప్రత్యేకంగా డ్రమ్ములను ఏర్పాటు చేశారు. ఎలిమినేషన్ ప్రక్రియ కూడా ఉండనుండడంతో ప్రతిదీ పక్కా ప్రణాళికతో సిద్ధం చేశారు. కౌంటింగ్‌కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన ప్రకటించారు. కౌంటింగ్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ గుమికూడవద్దని ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు అందరూ